జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 29 ఆగస్టు 2026 పేజీలు:10



## బీడు వారుతున్న తెలంగాణ...!

### కృష్ణానదీ జలాల వాటా లో తెలంగాణకి తీవ్ర అన్యాయం...!!

**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

**మిర్యాలగూడ, ఆగష్టు 28, (ప్రజాజ్యోతి):**

కృష్ణా, గోదావరి నది జలాలపై నియంత్రణ లేని కారణంగా తెలంగాణ ప్రాంతానికి కృష్ణానది జలాలు ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు అందక తీరని అన్యాయం జరుగుతున్నదని నీటి వాటాను స్పష్టంగా కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు , మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు.

వివరాలు 2లో



# మంత్రుల సభను విజయవంతం చేయాలి

**నూతనకల్.. ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**

నూతనకల్ ఉమ్మడి మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూముల భూ హక్కు పత్రాలను రైతులకు మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలోని ఏర్పాటుచేసిన సభాస్థలి, హెలిఫ్యాడ్ లను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. నూతనకల్ మద్దిరాల మండలంలోని దాదాపు 2500 మంది రైతుల గాను సుమారు 3 వేల ఎకరాలకు సంబంధించిన సీలింగ్ యాక్ట్ రాకముందు దేశ్ ముఖ్ ల నుంచి కొనుగోలు చేసి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూములకు 60 సంవత్సరాల రైతుల నిరీక్షణకు తెలపడిందని తెలిపారు.

మిగతా 2 లో



## శ్రమజీవుల ముఖంలో చిరునవ్వే అసలైన ఆనందం

**- ఉపాధి మహిళలతో రాఖీ పండుగ జరుపుకున్న - ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి**

**హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)**

కష్టపడి పనిచేసే ప్రతీ కూలీ సోదరి ముఖంలో చిరునవ్వు చూడటమే తనకు నిజమైన ఆనందమని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ఉపాధి హామీ కూలీల మధ్య రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధి హామీ పనుల చేస్తున్న అల్వాల గ్రామ ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి పనిచేస్తున్న మహిళా కూలీలను పలకరించి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2 లో

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈరోజు హైదరాబాద్లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పరామర్శించారు.దేవరకొండ మండలం చింతబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నోముల రవీందర్ హైదరాబాద్ హస్తినాపురంలోని ఆరుష్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.

మిగతా 2 లో



# సోషల్ మీడియా కథనాలపై కలెక్టర్ స్పందన..

## - గర్భస్థ శిశు మృతిపై విచారణ..
## - కలెక్టర్ ఆదేశాలతో జీజీహెచ్ సూపరింటెండెంట్ నివేదిక సమర్పణ..




**నల్గొండ ఆగస్టు 28,(ప్రజా జ్యోతి):**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గర్భస్థ శిశువు మృతి చెందిన ఘటనపై సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పందించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ పూర్తి వివరాలతో నివేదిక సమర్పించారు. నివేదిక ప్రకారం 37 వారాల గర్భిణి ఎ. కీర్తి ఈ నెల 27న కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరగా, అప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో శిశువు గుండెచప్పుడు సాధారణంగానే ఉన్నట్లు తెలిపారు. 28న ఉదయం 6:15 గంటలకు గర్భస్థ శిశువు కదలికలు తగ్గడంతో పరీక్షలు నిర్వహించగా గుండెచప్పుడు వినిపించలేదని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులకు విషయం వివరించి, వారి అంగీకారంతో అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ఉదయం 7:15 గంటలకు మృత మగ శిశువును బయటకు తీసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం తల్లి ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఈ ఘటనను ఊహించని, కారణం తెలియని గర్భస్థ శిశు మరణంగా నిర్ధారించినట్లు సూపరింటెండెంట్ నివేదికలో పేర్కొన్నారు.

# శ్రమజీవుల ముఖంలో చిరునవ్వే అసలైన ఆనందం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉపాధి హామీ మహిళా కూలీలంతా ఆప్యాయతతో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికి రాఖీలు కట్టి, తమ నిండు దీవెనలు అందజేశారు.స్వయంగా తమ వద్దకే వచ్చి పండుగను జరుపుకోవడంపై ఉపాధి కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు మిఠాయిలు తినిపించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రమజీవులైన ఉపాధి కూలీలు తనను సొంత సోదరుడిలా భావించి రాఖీ కట్టడం ఎంతో గర్వంగా,భావోద్వేగంగా ఉందన్నారు .నియోజకవర్గ ప్రజలకు,ముఖ్యంగా మహిళా సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పనిచేసే ప్రతీ కూలీకి అండగా ఉంటానని,వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,హాలియా మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రా రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ వైస్ ఛైర్మన్ కలసాని చంద్రశేఖర్,ఎడవల్లి వల్లభ్ రెడ్డి,సాగర్ రెడ్డి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

మొదటిపేజీ తరువాయి

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని రవీందర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డిండి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. కార్యకర్తలిద్దరికీ మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందించి వారు త్వరగా కోలుకునేలా చూడాలని సూచించారు. వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి తమ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యకు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.







# మంత్రుల సభను విజయవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

అట్టి భూములపై నాటి నుంచి ఎన్ని ఉద్యమాలు పోరాటాలు చేసిన చట్టబద్ధత కాలేదన్నారు. పెండింగ్ లో ఉన్న భూముల సమస్య పరిష్కారం కోసం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక చొరవ చూపి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడంతో భూముల సమస్య పరిష్కారం అయ్యింది తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలు రైతాంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పౌరసరఫరాల శాఖ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరవుతున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రైతులు నాయకులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ హరిసింగ్ తహసిల్దార్ శ్రీనివాసరావు జన్నారెడ్డి వివేక్ రెడ్డి నూతనకల్ మద్దిరాల మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి పచ్చిపాల వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తుంగతుర్తి నాగారం అర్వపల్లి తిరుమలగిరి అడ్డగూడూరు మోత్కూరు శాలిగౌరారం మండల పార్టీ అధ్యక్షులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులున్నారు.

# బీడు వారుతున్న తెలంగాణ...!

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితి నెలకొన్నదని,భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, చెరువులు కుంటలు ఎండిపోయి ఉన్నాయన్నారు.తాగు, సాగు నీటికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతంలో వర్షాలు పడ్తాయి, కాల్వ నీళ్లు వస్తాయని ఆశతో రైతులు మెట్ట, కొంత వరి సాగు చేశారని ఆయన అన్నారు. నాగార్జుసాగర్ డ్యాం నిండక ముందే ఏపీ సర్కార్ కుడి కాల్వ నుండి గుంటూరు, కృష్ణా జిల్లాలకు నీరు విడుదలచేసుకున్నారని ఆరోపించారు. సాగర్ డ్యాం పై కృష్ణా నది జలాల బోర్డు (కెఎంఆర్బి) కేంద్ర జల సంఘం (సిడబ్ల్యూసి) నియంత్రణ లేకపోవడం తో తెలంగాణరాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. కృష్ణ నది జలాలను తెలంగాణకు స్పష్టంగా కేటాయించి న్యాయం చేయాలని కోరారు. సాగు నీటి విషయంలోప్రతిపక్షాలతో అఖిలపక్షం ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నీటి పంపకం విషయంలో కేంద్రం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆయకట్టు రైతులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు, నాయకులు బావండ్ల పాండు,ఎం.రవినాయక్, టీ.రామ్మూర్తి,పి.రాంరెడ్డి, రొండి శ్రీనివాస్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రక్షా బంధన్

**నాంపల్లి, ఆగస్టు, 28(ప్రజా జ్యోతి):**

అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను శుక్రవారం నాంపల్లి లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ పండుగ సందర్భంగా చెల్లెళ్లు తమ అన్నదమ్ముల చేతికి రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించారు. అన్నలు కూడా తమ చెల్లెళ్లకు అండగా ఉంటామని హామీ ఇస్తూ






ప్రేమాభిమానాలను చాటుకున్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని గ్రామాలు, పట్టణాల్లో సందడి నెలకొంది. వివిధ రకాల రంగురంగుల రాఖీలు, అలంకరణ వస్తువులు మార్కెట్లలో అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిటలాడాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు తమకు నచ్చిన రాఖీలను కొనుగోలు చేసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.పండుగ రోజున చెల్లెళ్లు అన్నలకు తిలకం దిద్ది, హారతి ఇచ్చి రాఖీ కట్టారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అన్నలు సైతం చెల్లెళ్లకు బహుమతులు అందించి తమ ప్రేమను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరడంతో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.రాఖీ కేవలం ఒక దారం మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, నమ్మకం,ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన అన్నాచెల్లెళ్లు తమ మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. వివాహం, ఉద్యోగం, చదువు తదితర కారణాలతో దూరంగా ఉన్న వారు కూడా రాఖీ పండుగ సందర్భంగా స్వస్థలాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు, చెల్లెలి చేత రాఖీ కట్టించుకుంటున్న అన్న దృశ్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ కుటుంబ బంధాల విలువను మరోసారి గుర్తుచేస్తోంది. రాఖీ పండుగ సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధం మరింత బలపడాలని పలువురు ఆకాంక్షించారు.

## పోలీసుల తనిఖీల్లో అక్రమ పశు రవాణా గుట్టురట్టు

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**

అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పోచంపల్లి పోలీసులు అడ్డుకుని 13 పశువులను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిలాయిపల్లి గ్రామ శివార్లలో ఎస్ఐ జె. జగన్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ూ39బూ8138 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని తనిఖీ చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా 10 మగ దూడలు, 3 ఆడ దూడలు కలిపి మొత్తం 13 పశువులను క్రూరమైన పరిస్థితుల్లో తరలిస్తున్నట్లు గుర్తించారు.



పశువులను తాళ్లతో కట్టివేసి, తగిన ఆహారం, నీరు అందించకుండా రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో వాహన డ్రైవర్ పిసర్ల జోసెఫ్ (30), అంగులూరి అశోక్ (26)లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పశువులను అనకాపల్లి జిల్లా తుని సంతలో కొనుగోలు చేసి హైదరాబాద్ బహదూర్‌పురాకు తరలిస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న 13 పశువులను రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం జాఫర్‌గూడలోని శ్రీ ప్రత్యంగిర గోశాలకు తరలించారు. జంతువులపై క్రూరత్వం, అక్రమ రవాణాను సహించబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఏనామాలిస్ ఓటర్ల జాబితాను పరిశీలించిన తహసీల్దార్

**నాంపల్లి, ఆగస్టు, 28(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో ఏనామాలిస్ ఓటర్లకి నోటీసులు జరిచేయగా, శుక్రవారం గ్రామ సభలో నిర్వహించిన ఏనామాలిస్ (అనుమానాస్పద/ అసాధారణ) ఓటర్ల జాబితాను మండల తహసీల్దార్ అంబటి ఆంజనేయులు పరిశీలించారు. గ్రామంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనుమానాస్పద ఓటర్ల వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్ల పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా, అనర్హులు లేదా పునరావృతంగా నమోదైన పేర్లను గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామసభలో 323 బి ఎల్ ఓ ఇందిరమ్మ మరియు ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను కూడా పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పరిశీలనలో గ్రామస్థులు, బీఎల్‌ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జాబితాలో తమ పేర్లు, వివరాలను ప్రజలు పరిశీలించుకుని ఏవైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

## మేరీ మదర్ ఆఫ్ హోప్ పాఠశాలలో సందడిగా రాఖీ వేడుకలు

**నాగారం ఆగస్టు 28 ప్రజా జ్యోతి.**

ఫణిగిరిలోని మేరీ మదర్ ఆఫ్ హోప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో రాఖీ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి, సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ విశిష్టతను వివరించారు.రాఖీ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం ప్రేమ, ఆప్యాయతలను పంచుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రోజ్‌మేరీ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, అనుబంధం, రక్షణ, బాధ్యతలను గుర్తుచేస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో సోదరభావం, మానవతా విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.



# అన్న చెల్లెల ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖీ పూర్ణమి

**భువనగిరి ఆగస్ట్ 28 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు హీరకర్ శ్రీను నివాసంలో ఘనంగా రాఖీ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు అన్న లకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా హిరేకర్ శ్రీను మాట్లాడుతూ సోదరి కంట్లో ఒక కన్నీటి చుక్క రాకూడదని తపించే ప్రతి సోదరుడు ఉదయం ఆ రాగి ముందు మరింత బలంగా మారుతుంది. అక్క అంటే రెండో అమ్మ తమ్ముడు తప్పు చేసిన కాపాడేది అక్క, బాధలో ఉంటే తల్లిలా ఓదార్చేది అక్క.... రాఖీ అన్నది కేవలం ఒక దారం కాదు అది జన్మజన్మల అనుబంధానికి జీవితాంతం తోడు ఉంటేనే నమ్మకానికి గుర్తింపు అన్నారు.



# రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు

**దేవరకొండ, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి) :**



పవిత్రమైన రాఖీ పౌర్ణమి సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, ప్రేమ, అనురాగం, ఆప్యాయత, పరస్పర నమ్మకానికి ప్రతీక గా జరుపుకునే పవిత్రమైన పండుగ అని అన్నారు. సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను కోరుకోవడం, సోదరుడు తన సోదరికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.రాఖీ అనేది కేవలం ఒక దారపు ముడి కాదని, సోదరసోదరీమణుల మధ్య జీవితాంతం కొనసాగే అనుబంధం, బాధ్యత, ప్రేమకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాల నుంచి జీవితంలోని ప్రతి అడుగులో అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ఒకరికొకరు తోడుగా నిలిచే బంధమే రాఖీ పండుగ స్ఫూర్తి అని అన్నారు.సోదరులు తమ అక్కాచెల్లెళ్లను గౌరవిస్తూ, వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని, సోదరీమణులు తమ సోదరుల అభివృద్ధి, ఆయురారోగ్యాల కోసం ఆకాంక్షించాలని కోరారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలు ప్రేమ, ఐక్యత, మానవీయ విలువలను పెంపొందిస్తాయని అన్నారు.రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో ఆనందం, ఆత్మీయత, సంతోషాలను నింపాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధం ఎల్లప్పుడూ చిరస్థాయిగా ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకాంక్షించారు.



# అజొల్లాతో రైతుకు అదనపు లాభం

**గరిడేపల్లి,ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**

రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనాలు అందించే అజొల్లా సాగుపై ఏలూరుకు చెందిన సెయింట్ థెరిస్సా కాలేజ్ ఫర్ ఉమెన్ విద్యార్థినులు గడ్డి పల్లి గ్రామంలో అవగాహన కల్పించారు.రూరల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ శిక్షణలో భాగంగా రైతు బి.నాగరాజు సాగు చేస్తు న్న చింట్లు రకం వరి పొలంలో అజొల్లాను ప్రవేశపెట్టారు.అజొ ల్లా సాగు విధానం,వరి పంటలో వినియోగం,నేల సారవంతత పెంపు,పంటకు అవసరమైన పోషకాలు అందించడం వంటి ప్రయోజనాలను విద్యార్థినులు రైతులకు వివరించారు.అజొల్లా ను తక్కువ ఖర్చుతో సేంద్రియ ఎరువుగా ఉపయోగించడంతో పాటు పశువులకు దాణాగా కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు.రైతుల సహకారంతో వరి పొలంలో అజొల్లాను వేసి, క్షేత్రస్థాయిలో సాగు విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు. రైతుల పొలాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించ డం విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించడంతో పాటు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు దీప్తి,గౌతమి,సుమ జాన్,జాయ్సి,భావన, దేవి,ప్రియ పాల్గొన్నారు.రైతులు బి.నాగరా జు,కె.ఆపయ్య,జె. రాములు సహకరించారు.

# ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేములకు రాఖీ కట్టిన

## - మాజీ ఎంపీటీసీ మదూరి జ్యోతి

**రామన్నపేట, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన దుబ్బాక,లక్ష్మాపురం,కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచంద్ర రావు నకిరేకల్ లోని వారి స్వగృహంలో రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.



# నిజాయితీ చాటుకున్న బస్ కండక్టర్ శ్రీనివాస్

## - బస్సులో 6 లక్షల విలువైన సొత్తు మర్చిపోయిన బాధితులకు తిరిగి అందజేత

**మిర్యాలగూడ, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):**

బస్సులో లక్షల విలువైన బంగారం వస్తువులు, నగదు,సెల్ ఫోన్ల తో కూడిన పర్సు చేజార్చుకున్న బాధితురాలకి తిరిగి అందజేసి తన నిజాయితీ చాటుకున్నాడు కండక్టర్ వేముల శ్రీనివాస్. మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వేముల శ్రీనివాస్ మిర్యాలగూడ - కోదాడ బస్సులో డ్యూటీ చేస్తుండగా, కోదాడకు చెందిన ప్రయాణికురాలు తన పర్సు ను బస్సులో మర్చిపోయింది. గమనించిన శ్రీనివాస్ దానిని తెరిచి చూడగా నాలుగు తులాల బంగారం, రెండు సెల్ ఫోన్లు, 7 వేల నగదు ఉండటం గుర్తించాడు. వెంటనే కోదాడ డిపో కంట్రోలర్ వద్దకు వెళ్లి పర్సు ను అప్పగించి, అందులో ఉన్న వివరాల ఆధారంగా ప్రయాణికురాలికి సమాచారం అందించి అందరి సమక్షంలో తిరిగి పర్సును ఆమెకు అప్పగించారు. కండక్టర్ శ్రీనివాస్ నిజాయితీకి బాధితురాలితో సహా డిపో మేనేజర్, సిబ్బంది శ్రీనివాస్ ను అభినందించారు.



# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**నకిరేకల్: ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ తాజా మాజీ జెడ్పీటీసీ మాధా ధనలక్ష్మినగేష్ గౌడ్ దంపతులు  మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యను కలిసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా





అన్నాచెల్లెళ్ల ఆత్మీయత, ప్రేమ, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా చిరుమర్తి లింగయ్యకు ఆయురారోగ్యాలు, ఆనందం, శాంతి, విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్, మండల యువజన అధ్యక్షుడు పేర్ల కృష్ణకాంత్ తదితరులు పాల్గొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# కెనరా బ్యాంకు మోతె శాఖ నూతనంగా ప్రారంభం

**మోతె ఆగస్టు 28( ప్రజా జ్యోతి)**

సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన  నూతన కెనరా బ్యాంకు ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ఎస్ సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అర్బన్ కట్ చేసి ఆ శాఖను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో కెనరా బ్యాంకు ఒకటని, వందేళ్లకు పైగా సేవలందిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి మండల కేంద్రంలో శాఖని ప్రారంభిస్తున్నామని సూచించారు. మహిళలకు రుణాలు, రైతులకు పంట రుణాలు, వ్యాపారం రుణాలు, ఇంటికి రుణాలు, ప్రతి ఒక్కటి మా కెనరా కేంద్ర బ్యాంకులో ఇస్తున్నామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సూర్యాపేట హెడ్ అశోక్ కుమార్, సూర్యాపేట మెయిన్ చీఫ్ మేనేజర్ ఎన్ ఉపేందర్, ఎంజి రోడ్ సూర్యాపేట చీఫ్ మేనేజర్ బి శ్రీధర్, కెనరా బ్యాంకు మోతె బ్రాంచ్ మేనేజర్ వి మంగ్యా నాయక్, శ్రీకాంత్, గ్రామ సర్పంచి దోసపాటి అనురాధ, కార్యదర్శి ఇమ్రాన్, ఉప సర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి, కట్ల వెంకటరెడ్డి, బొడ్డు నరసయ్య, అయితే బోయిన వెంకన్న, బొడ్డు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# మతసామరస్యాన్ని చాటుతూ 'రక్షాబంధన్'

**మిర్యాలగూడ, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):**

రాఖీ పౌర్ణమి పర్వదినం వేళ మతసామరస్యాన్ని చాటుతూ తమ చిన్ననాటి క్లాస్మేట్ ను సోదరుడుగా భావించి రాఖీలు కట్టి ప్రత్యేకతను చాటుకున్నారు ఇరువురు మహిళా వ్యాపారవేత్తలు. సూర్యాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి రమేష్, మిర్యాలగూడ చెందిన వ్యాపారవేత్త మేడిశెట్టి లక్ష్మి,రవి లు తమ క్లాస్మేట్, చిన్ననాటి స్నేహితుడైన రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఎండి భాష కు రాఖీ కట్టి తమ సోదర భావాన్ని చాటారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా ఆనవాయితీగా రాఖీ పౌర్ణమి రోజున రక్షాబంధన్ కట్టి మతసామరస్యాన్ని చాటుతున్నారు.





# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

**హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)**

రాఖీ పౌర్ణమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని సోదరీసోదరుల మధ్య అనురాగ బంధం మురిసిపోయింది. ఈ సందర్భంగా హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టు ముత్తు వెంకటేష్‌కి ఆయన సోదరి ఎంతో ప్రేమతో, సాంప్రదాయ బద్ధంగా రాఖీ కట్టి తమ జన్మజన్మల బంధాన్ని నెమరువేసుకున్నారు. సోదరుడి శ్రేయస్సును, ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ ఆమె మంగళ హారతులు పట్టి రాఖీ నిర్మలమైన బాధ్యతకు ప్రతీకగా నిలిచారు. అనంతరం వెంకటేష్ తన సోదరికి ఆశీస్సులు అందజేసి, బహుమతిని అందించి ఎల్లవేళలా రక్షణగా ఉంటానని అభయమిచ్చారు. ఈ వేడుక కుటుంబ సభ్యుల మధ్య అత్యంత ఆత్మీయ వాతావరణంలో,సంస్కృతీ సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించారు.



# రాఖీ కట్టిన మహిళా ప్రజాప్రతినిధులు

## - ఎమ్మెల్యే వేముల వీరేశానికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు









**నకిరేకల్: ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే బంధువులతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు ఆయనకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత, అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో మహిళా ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలపడంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది.

# సెప్టెంబర్ 5న, అంగన్వాడి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

## - సిడిపిఓ వేణుగోపాలరావు

**మిర్యాలగూడ,ఆగష్టు 28, (ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టులో అంగన్వాడి టీచర్లు, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 5న, ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. వేణుగోపాల్ రావు తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సెప్టెంబర్ 5 న,ఉదయం 11గంటల నుండి మిర్యాలగూడ మండలంలోని అంగన్వాడీ టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, మునిసిపల్ ప్రాంత అభ్యర్థులు ఉదయం 9:00 గంటలకే హాజరు కావాలన్నారు. అదేవిధంగా ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు మధ్యాహ్నం 2:00 గంటలకుఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ కాల్ లెటర్ పంపిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఆయన వెంట సూపర్ వైజర్లు సిహెచ్.పద్మ, కె.నాగమణి, నజీమాబేగం మొహమ్మద్ ఉన్నారు.

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరులకు వామపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు




**మిర్యాలగూడ, ఆగష్టు 28,(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సమస్యలపై నిర్లక్ష్యం, రైతు వ్యతిరేక విధానాలపై మరొక పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు , మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో 2000 సంవత్సరం లో హైదరాబాద్ బషీర్బాగ్ వద్ద నాటి ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో అమరులై న విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిల చిత్ర పటాలకు వామపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ నాటి టిడిపి ప్రభుత్వం కొత్తగా విద్యుత్ సంస్కరణ లను చేపట్టగా, వాటిని వ్యతిరేకిస్తూ ఆనాడు జరిగిన వీరోచిత పోరాటంలో ముగ్గురు అమరులయ్యారని గుర్తుచేశారు. ఆనాడు విద్యుత్ సంస్థలు వ్యవసాయానికి మీటర్లు పెట్టాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకించామని, నేడు విద్యుత్ రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని దీనికి మరో పోరాటం చేయాల్సి ఉందన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని తమ గుప్పట్లో పెట్టుకొని ఏకపక్షంగా,నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చే రాయితీ లను ఇవ్వకుండా కార్పొరేట్ శక్తులు, విదేశీ స్వదేశీ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నాయని దీన్ని వ్యతిరేకించాలన్నారు. నాటి పోరాటంలో అమరులైన వారికి సిపిఎం నాయకులు డి.మల్లేష్ వి.వెంకటేశ్వర్లు, ఎం.రవినాయక్, ఆర్.మంగారెడ్డి, ఆర్.పరశురాములు, టీ.రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, దేశిరాం, రామారావు, రెడ్డి ల్యాబ్ సంఘం నాయకులు శ్రీను బుడిగ సైదులు సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎ.రామలింగం, దుర్గమ్మ, శమిమ్, బంటు దేవివరప్రసాద్, లోకేష్, ఎంసిపిఐయు నాయకులు వస్కుల మట్టయ్య, వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశి జోహార్లర్పించారు.

ప్రజాజ్యోతి

శనివారం 29 ఆగస్టు 2026

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో ఘనంగా రాఖీ వేడుకలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):**

రాఖీ పర్వదిన వేడుకలు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.నార్కట్ పల్లిలోని ఆయన నివాసంలో ఆయన సోదరి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడుతూ...సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని, సమాజంలో తల్లి తర్వాత అంతటి స్థానం సోదరికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాఖీ కట్టి హెల్మెట్ బహుమానం

**నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి):**

నకిరేకల్ నియోజక వర్గం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడి హరికృష్ణకు రక్షాబంధన్ సందర్భంగా ఆయన సోదరి రాఖీ కట్టి వినూత్నంగా హెల్మెట్ ను బహుమతిగా అందజేశారు. బైకు నడిపేటప్పుడు భద్రత ముఖ్యమని, అందుకోసమే ఈ కానుక అందజేసినట్లు ఆమె సోదరి తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా ఉన్న ఈ చర్యను గ్రామస్తులు అభినందించారు. ప్రయాణాలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇవ్వాలని ధరించారని ఆమె కోరారు.




## నెమ్మాని గ్రామంలో ఘనంగా సామూహిక జంధ్యా ధారణ మహోత్సవం

**నార్కట్ పల్లి, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి) :**

మండల కేంద్రంలోని నెమ్మాని గ్రామంలోని స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో, పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిట్టి పోలు పాపయ్యఆధ్వర్యంలోసామూహిక జంధ్యా ధారణ మహోత్సవం ఘనంగా జరిగింది.జంధ్యాల (నూలు) పౌర్ణమి పురస్కరించుకొని, గుండెపుడి జానకి రామ శర్మ ఆధ్వర్యంలో ఈ సామూహిక జంధ్యా ధారణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ పవిత్ర కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులందరూ పెద్ద ఎత్తున పాల్గొని, వేద మంత్రోచ్చారణల మధ్య నూతన జంధ్యాలను ధరించారు. ఈ కార్యక్రమంలో కోట నరేష్, చిట్టిపోలు కృష్ణయ్య, పున వెంకన్న, పున రామ లక్ష్మయ్య, చిటిపోలు వెంకటేశం ( బొంబాయి), జానీ కి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ' రక్షా 'బంధన్ వేళ...!

### - అన్నగా,అండగా.. ఆడబిడ్డల కోసం... ఎమ్మెల్యే లక్షన్నర వితరణ...!!

### - దామరచర్ల గురుకులంలో మౌలిక వసతుల కోసం 1.50 లక్షల సొంత డబ్బు విరాళం





**మిర్యాలగూడ, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి):**

సామాజిక సేవ.. వినూత్న కార్యక్రమాలకు కేరాఫ్ గా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) ' రక్షా 'బంధన్ పర్వదినాన్ని పురస్కరించు కొని ఆడబిడ్డలకు 'అన్న'గా.. 'అండ'గా బాలికల గురుకులంలో మౌలిక వసతుల కల్పన కోసం లక్షన్నర వితరణ ప్రకటించి మరోసారి తన సేవా దృకృథాన్ని చాటారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకులంలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ సందడి చేశారు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థినులు, బోధన సిబ్బంది ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని, ఆప్యాయతను చాటారు. రాఖీలు కట్టిన విద్యార్థులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. విద్యార్థినుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాఖీ కట్టిన విద్యార్థినులకు కానుకగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి తో పాటు, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతుల ఏర్పాటు కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. రక్షాబంధన్ స్ఫూర్తి తో ప్రేమ బాధ్యత, పరస్పర గౌరవం వంటి విలువలను పెంచుతూ అందరూ కలిసిమెలిసి విద్యాభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. రక్షాబంధన్ పర్వదినాన్ని విద్యార్థినులతో కలిసి జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్, జిల్లా విద్యాశాఖ గణాంక అధికారి బాలాజీ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్ర నాగు నాయక్, మాజీ సర్పంచులు బంటు కిరణ్, చల్ల అంజిరెడ్డి, గాలం వెంకన్న యాదవ్, కోటిరెడ్డి, కందుల శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ మైదానంలో చంద్ర కాంతి...

## జాతీయ స్థాయికి గ్రామీణ క్రీడా జ్యోతులు.!

### - శిక్షణలోనే కాదు.. ఆటలోను ముందే

### - మైదానంలో గురువు... కోర్టులో ప్లేయర్

### - దిగ్గజాలను తీర్చిదిద్దుతున్న ఆవుల చంద్రశేఖర్

**హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)**

జాతీయ క్రీడా దినోత్సవం వేళ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మ దినం ఆగస్టు 29 క్రీడాస్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్.క్రీడలంటే కేవలం పోటీలు మాత్రమే కాదని, అవి జీవితానికి క్రమశిక్షణను, పట్టుదలను నేర్పే అద్భుత సాధనాలని నమ్మిన ఆయన, మైదానాన్ని తన కోవెలగా మార్చుకున్నారు. కేవలం ఉదయం,సాయంత్రం వేళల్లో విద్యార్థులకు సూచనలిచ్చి పక్కకు తప్పుకోకుండా, స్వయంగా తానే కబడ్డీ కోర్టులోకి దిగి ఆటగాళ్లతో పాటు చెమటోడుస్తూ కబడ్డీలో కీలకమైన







కూత,పట్టు,రక్షణ మెళుకువలను ప్రత్యక్షంగా నేర్పిస్తున్నారు.ఆయన నిరంతర కృషి,పట్టుదల ఫలితంగా ఇప్పటికే ఎంతోమంది గ్రామీణ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై,తమ అద్భుత ప్రదర్శనతో మన ప్రాంత కీర్తిపతాకాన్ని దేశవ్యాప్తంగా ఎగరేశారు.ఆర్థిక,సామాజిక



ప్రతిబంధకాలను అధిగమించి క్రీడాకారులు జాతీయ స్థాయిలో మెరిసేలా చేయడంలో చంద్రశేఖర్ పాత్ర అమోఘమైనది.పాఠశాల వేళలకంటే ముందుగానే మైదానానికి చేరుకుని,పిల్లల్లో క్రీడా జ్యోతిని వెలిగిస్తూ వారిని మానసికంగా,శారీరకంగా సిద్ధం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.ఇప్పటికే ఎందరో విజేతలను తయారుచేసినా తన లక్ష్యం ఇంకా పూర్తికాలేదని, మరిన్ని జాతీయ,అంతర్జాతీయ ఆణిముత్యాలను తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేస్తున్నారు.ధ్యాన్‌చంద్ ఆశయాలను నిజం చేస్తూ, గ్రామీణ ప్రతిభకు పదును పెడుతూ కబడ్డీ క్రీడకు ఊపిరిపోస్తున్న ఆవుల చంద్రశేఖర్ నిరంతర శ్రమకు ఈ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాభిమానులంతా సగర్వంగా అభినందనలు తెలుపుతున్నారు.



# భక్తిశ్రద్ధలతో మార్కండేయ స్వామి పూజలు

**హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ స్వామి పూజా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ కుకడాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ కుకూడాల ఆంజనేయులు మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి తన వంతు సహకారం,ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.సమాజంలో పద్మశాలీలందరూ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇటీవల మిర్యాలగూడ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన కొంగరి రమణయ్య, అయిటిపాముల మురళిలను పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొంగరి రమణయ్య,రవి,నామని సుధాకర్,కే.3000 శ్రీను, కూకుడాల సంతోష్,నరేష్, గుజ్జరి వేమయ్య,నవీన్,గడ్డం లింగయ్య,శ్రీను,రాపోలు మంగయ్య,గుర్రం సత్యనారాయణ,బాలయ్య, అయిటిపాముల హరిబాబు, శంకర్,గంజి రాములు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహ స్వామికి పంచామృతాభిషేకం

**నార్కట్ పల్లి, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండలం షా పల్లి గ్రామంలోకమలాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయం ప్రధాన అర్చకుడు కారంపూడి లక్ష్మీ నరసింహ చార్యులు ఆధ్వర్యంలోకమలాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, గరుత్మంతునికి, పంచామృత అభిషేకము అత్యంత వైభవంగా నిర్వహించినారు.ఇట్టి పవిత్ర అభిషేకంలో పాల్గొన్న భక్తులకు, సంకల్పం చేయించుకున్న భక్తులకు గ్రహ దోషములు, కుజదోషములు, సంతాన, వివాహ, ఆర్థిక, కుటుంబ సమస్యలు తొలగిపోవునని భక్తుల ప్రగాఢ విశ్వాసం.భక్తులందరూ అభిషేకంలో పాల్గొని గరుడ ప్రసాదం స్వీకరించడం జరిగింది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతమైనందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# బ్యాంకులు రైతులకు, ప్రజలకు ఆర్థిక 'సహకారం' అందించాలి

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2వ, నూతన బ్రాంచ్ ప్రారంభం**



**మిర్యాలగూడ, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):**

బ్యాంకులు రైతులకు, ప్రజలకు ఆర్థిక సహకారం అందించి అభివృద్ధికి తోడ్పడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ పట్టణం లో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిర్యాలగూడ-2 నూతన బ్రాంచ్ ను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన బ్రాంచ్‌ను అధికారికంగా ప్రారంభించారు.అనంతరం బ్యాంకు సిబ్బందితో కలిసి బ్రాంచ్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహకార బ్యాంకుల ద్వారా రైతులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులు మరియు సామాన్య ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలుఅందుబాటులోకి రావడం అభినందనీయ మన్నారు.మిర్యాలగూడ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడంలో నూతన బ్రాంచ్ కీలకంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా బ్యాంకింగ్ సేవలను విస్తరించడంతో పాటు, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా మరింత అండగా నిలవాలని బ్యాంకు అధికారులను కోరారు.ఈ డీసీసీ జెనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ , కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి నవీన్ , బ్యాంకు అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, ఖాతాదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# డైరెక్టర్ రమణయ్య ను సన్మానించిన ఎమ్మెల్యే జై వీర్



**హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)**

మిర్యాలగూడ చేనేత జౌళి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన గడ్డం రమణయ్య శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రమణయ్యను ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.చేనేత కార్మికుల సంక్షేమానికి,సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని,చేనేత వృత్తిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా సూచించారు.తన ఎన్నికకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులకు,చేనేత సహకార సంఘం సభ్యులకు గడ్డం రమణయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,కౌన్సిలర్ సలహాదారుడు నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

## - చారుమతి అనాథాశ్రమ బాలికలతో రాఖీ కట్టించుకున్న..

## - కలెక్టర్ బి. చంద్రశేఖర్









**నల్గొండ, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి ):**

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. రాఖీ కట్టడం ద్వారా సోదరులు తమ సోదరీమణులకు ఎల్లప్పుడూ రక్షగా, తోడుగా ఉంటామనే నమ్మకాన్ని, భరోసాను కల్పిస్తారని తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పాన్గల్‌లో ఉన్న చారుమతి అనాథాశ్రమ బాలికలు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలికలకు స్వీట్లు తినిపించి, ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలను మరింత బలోపేతం చేసే రాఖీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెలే ఉత్తమ్ పద్మావతి

**మోతె ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**

మోతె మండల పరిధిలోని బోడబండ్ల గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పొనుగోటి రంగారావు మనుమరాలు వివాహ వేడుకల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు,గ్రామ సర్పంచ్ కంపెల్లి ఉమ శ్రీను, ఉప సర్పంచ్ శైలేందర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండ్ల లక్ష్మారెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు గౌడ్,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సోషల్ మీడియా కథనాలపై కలెక్టర్ స్పందన

## - గర్భస్థ శిశు మృతిపై విచారణ..

## - కలెక్టర్ ఆదేశాలతో జీజీహెచ్ సూపరింటెండెంట్ నివేదిక సమర్పణ..

**నల్గొండ ఆగస్టు 28,(ప్రజా జ్యోతి):**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గర్భస్థ శిశువు మృతి చెందిన ఘటనపై సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పందించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ పూర్తి వివరాలతో నివేదిక సమర్పించారు. నివేదిక ప్రకారం 37 వారాల గర్భిణి ఎ. కీర్తి ఈ నెల 27న కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరగా, అప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో శిశువు గుండెచప్పుడు సాధారణంగానే ఉన్నట్లు తెలిపారు. 28న ఉదయం 6:15 గంటలకు గర్భస్థ శిశువు కదలికలు తగ్గడంతో పరీక్షలు నిర్వహించగా గుండెచప్పుడు వినిపించలేదని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులకు విషయం వివరించి, వారి అంగీకారంతో అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ఉదయం 7:15 గంటలకు మృత మగ శిశువును బయటకు తీసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం తల్లి ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఈ ఘటనను ఊహించని, కారణం తెలియని గర్భస్థ శిశు మరణంగా నిర్ధారించినట్లు సూపరింటెండెంట్ నివేదికలో పేర్కొన్నారు.



# జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో క్రీడా పోటీలు ప్రారంభం..

## - యువత క్రీడల్లో రాణించాలి...కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్.

**నల్గొండ, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి ):**

జాతీయ క్రీడా వారోత్సవాలు2026లో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న







కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.జిల్లా యువజన, క్రీడల అధికారి అక్బర్ అలీ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి శిక్షణ, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు శాఖ కృషి చేస్తోందన్నారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు.హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎం.డి. ఇమామ్ కరీం, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శంభు లింగం మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుంచే విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఖలీల్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు, కోచ్‌లు యావార్, పవన్ తదితరులతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడంతో మేకల అభినవ్ స్టేడియం సందడిగా మారింది.